# అల్లాహ్ యొక్క మంచి నామములు, ఉత్తమ గుణాలు

﴿هُوَ اللهُ الَّذِي لَا إِلَهَ إِلَّا هُوَ عَالِمُ الغَيْبِ وَالشَّهَادَةِ هُوَ الرَّحْمَنُ الرَّحِيمُ، هُوَ اللهُ الَّذِي لَا إِلَهَ إِلَّا هُوَ المَلِكُ القُدُّوسُ السَّلَامُ المُؤْمِنُ المُهَيْمِنُ العَزِيزُ الجَبَّارُ المُتَكَبِّرُ سُبْحَانَ اللهِ عَمَّا يُشْرِكُونَ، هُوَ اللهُ الخَالِقُ البَارِئُ المُصَوِّرُ لَهُ الأَسْمَاءُ الحُسْنَى يُسَبِّحُ لَهُ مَا فِي السَّمَاوَاتِ وَالأَرْضِ وَهُوَ العَزِيزُ الحَكِيمُ﴾. [الحشر ٢٢-٢٤].

**﴿ఆయనే అల్లాహ్; ఆయన తప్ప ఆరాధ్యుడెవడూ లేడు. దృశ్యాదృశ్య విషయాలన్నీ ఎరిగినవాడు. ఆయనే కరుణామయుడు, కృపాశీలుడు. ఆయనే అల్లాహ్; ఆయన తప్ప ఆరాధ్యుడెవడూ లేడు. ఆయన చక్రవర్తి, ఎంతో పరిశుద్ధుడు, సురక్షితం, శాంతి ప్రధాత, సంరక్షకుడు, సర్వాధికుడు, తన ఉత్తరువులను తిరుగులేని విధంగా అమలు పరచేవాడు, ఎల్లప్పుడూ గొప్పవాడుగానే ఉండేవాడు. ప్రజలు కల్పించే దైవత్వపు భాగస్వామ్యం వరించని పరిశుద్ధుడు. అల్లాహ్ సృష్టివ్యూహాన్ని రచించేవాడు, దానిని చక్కగా అమలుపరచేవాడు. ఆపై దాని ప్రకారం రూపకల్పన చేసేవాడు. ఆయనకు మంచి పేర్లు ఉన్నాయి. ఆకాశాలలోను, భూమిలోనూ ఉన్న ప్రతి వస్తువూ ఆయనను స్మరిస్తోంది. ఆయన సర్వాధికుడు, వివేకవంతుడూను﴾. (హష్ర్ 59: 22-24).**

﴿وَلِلهِ الأَسْمَاءُ الحُسْنَى فَادْعُوهُ بِهَا وَذَرُوا الَّذِينَ يُلْحِدُونَ فِي أَسْمَائِهِ سَيُجْزَوْنَ مَا كَانُوا يَعْمَلُونَ﴾ [الأعراف:١٨٠]

﴿అల్లాహ్ మంచి పేర్లకు అర్హుడు. ఆయనను మంచి పేర్లతోనే వేడుకోండి. ఆయనను మంచి పేర్లతో పిలిచే విషయంలో సత్యం నుండి

వైదొలిగే వారిని వదలిపెట్టండి. వారు తాము చేస్తున్న దానికి ప్రతిఫలం పొంది తీరుతారు﴾. (ఆరాఫ్ 7: 180).

عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ عَنْ النَّبِيِّ ﷺ قَالَ: **(إِنَّ لله تِسْعَةً وَتِسْعِينَ اسْمًا مِائَةً إِلَّا وَاحِدًا مَنْ أَحْصَاهَا دَخَلَ الْجَنَّةَ ، إِنَّهُ وِتْرٌ يُحِبُّ الْوِتْرَ)**

54- ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించారని అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః "**అల్లాహ్ కు తొంబై తొమ్మిది పేర్లున్నాయి. అంటే ఒకటి తక్కువ వంద పేర్లు. ఈ పేర్లను జ్ఞాపకం చేసేవాడు (అంటే ఈ పేర్లను స్మరించేవాడు) స్వర్గానికి పోతాడు. నిశ్చయంగా అల్లాహ్ ఒక్కడే (అద్వితీయుడు). ఆయన ఒక్కడే గనుక ఒకటిని (బేసిని) ప్రేమిస్తాడు**". (ముస్లిం 2677, బుఖారి 2736).

*ఈ హదీసులోః*

ఆయన ఏకత్వములో అద్వితీయుడు. భాగస్వామి లేనివాడు. ప్రేమ అల్లాహ్ గుణాల్లో ఒక గుణం. ఆయన మనుషుల్లో, మాటల్లో, పనుల్లో, స్థలాల్లో, కాలాల్లో కొన్నింటిని ప్రేమిస్తాడు. బేసి సంఖ్యను ప్రేమిస్తాడు. అనేక ధార్మిక పనులు బేసి సంఖ్యలో గలవు. పగలు సమాప్తమవుతుంది బేసి సంఖ్య గల మగ్రిబ్ నమాజుతో. రాత్రి యొక్క చివరి నమాజు **విత్ర్** బేసి సంఖ్యంలో ఉంది. కాబా ప్రదక్షిణం, సఫామర్వాల మధ్య పరుగులు (సఈ) ఏడు సార్లు. సుబ్ హానల్లాహ్ (తదితర జిక్రులు) 33సార్లు.

عَنْ أَنَسٍ ﷺ قَالَ : قَالَ رَسُولُ الله ﷺ: **« إِنَّ السَّلَامَ اسْمٌ مِنْ أَسْمَاءِ الله تَعَالَى، وُضِعَ فِي الْأَرْضِ ، فَأَفْشُوا السَّلَامَ بَيْنَكُم »**

55- ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించారని అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః "**నిశ్చయంగా సలాం అల్లాహ్ పేర్లలో**

**ఒక పేరు. అది భూమి మీద ఉంచబడింది. మీరు పరస్పరం సలాంను విస్తృత పరచండి"**. (అదబుల్ ముఫ్రద్. సహీహ 184).

*ఈ హదీసులో:*

సలాం అల్లాహ్ పేర్లలో ఒక పేరు. ఆయనకు అనేక పేర్లు గలవు. ఖుర్ఆన్, హదీసులో ప్రస్తావించబడిన విధంగానే ఆయన పేర్లను నమ్మాలి. అల్లాహ్ యొక్క గుణనామముల ప్రభావం ఎలా ఉంటుంది చదివి తెలుసుకోవాలి. ప్రతి పేరుకుగల భావాన్ని బట్టి మనిషి మసలుకోవాలి. ఉదాహరణకుః సలాం, రహ్మాన్, కరీం, హలీం. ముస్లిములు పరస్పరం సలాంను విస్తృతం చేసుకోవాలి. దాని వలన సోదరభావం, ప్రేమ, అప్యాయతలు పెరుగుతాయి. సలాం ఉద్దేశమేమిటంటే విశ్వాసులు పరస్పరం ఒకరికొకరు ఏ నష్టం కలిగించకుండా ఉండాలి. ధర్మం యొక్క ఉద్దేశం కూడా ఇదే. తన నాలుక, చేతుల ద్వారా ఇతర ముస్లిములకు హాని కలగనివ్వనివాడే నిజమైన ముస్లిం.

عَنْ يَعْلَى ﷺ أَنَّ رَسُولَ الله ﷺ رَأَى رَجُلًا يَغْتَسِلُ بِالْبَرَازِ بِلَا إِزَارٍ فَصَعَدَ الْمِنْبَرَ فَحَمِدَ الله وَأَثْنَى عَلَيْهِ ثُمَّ قَالَ ﷺ: **«إِنَّ اللهَ عَزَّ وَجَلَّ حَيِيٌّ سِتِّيرٌ يُحِبُّ الْحَيَاءَ وَالسَّتْرَ فَإِذَا اغْتَسَلَ أَحَدُكُمْ فَلْيَسْتَتِرْ».**

56- యఅ్లా బిన్ ఉమయ్యి రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః ఒక వ్యక్తి బహిరంగ ప్రదేశంలో ఏ అడ్డు లేకుండా స్నానం చేసింది ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చూశారు. ఆ తర్వాత (మస్జిదులోకి వచ్చి) మింబర్ (ప్రసంగ పీఠం)పై ఎక్కి, అల్లాహ్ స్తోత్రములు పఠించి, ఇలా బోధించారుః **"నిశ్చయంగా అల్లాహ్ "హయియ్యి" మరియు "సిత్తీర్". అంటే బిడియం గలవాడు మరియు కప్పి ఉంచడాన్ని ఇష్టపడువాడు. అందుచేత మీలో ఎవరైనా స్నానం చేయదలచినప్పుడు నాలుగు గోడల మధ్యలో స్నానం చేయాలి"**. (అబూ దావూద్ 4012, సహీహుల్ జామి).

*ఈ హదీసులో:*

"హయియ్య్" (సిగ్గు, బిడియం గలవాడు), "సిత్తీర్" (కప్పిఉంచే వాడు) అల్లాహ్ పేర్లలో రెండు పేర్లు. చదవండి అల్లాహ్ ఆదేశం: [**దోమ, లేక దానికంటే మరీ అల్పమైన వస్తువును దృష్టాంతంగా చెప్పటానికి అల్లాహ్ ఎంత మాత్రం సిగ్గుపడడు**]. (2: 26). అల్లాహ్ బిడియం గలవాడు. కాని అది ఆయన గౌరవానికి తగినట్లుండును. మానవులకు ఉన్నట్లు కాదు.

ప్రతి ముస్లిం స్నానం చేయునప్పుడు, మలమూత్ర విసర్జన చేయునప్పుడు ప్రజల చూపులకు దూరంగా వెళ్ళాలి. లేదా నాలుగు గోడల మధ్యలో ఆ అవసరాన్ని తీర్చుకోవాలి. సిగ్గు పడుటు విశ్వాసుల గుణం. అది విశ్వాస భాగాల్లో ఒకటి. సిగ్గు సర్వ మేళ్ళను సమకూరుస్తుంది.

عَنْ سَلْمَانَ الْفَارِسِيِّ ﷺ عَنْ النَّبِيِّ ﷺ قَالَ: **(إِنَّ اللهَ حَيِيٌّ كَرِيمٌ يَسْتَحْيِي إِذَا رَفَعَ الرَّجُلُ إِلَيْهِ يَدَيْهِ أَنْ يَرُدَّهُمَا صِفْرًا خَائِبَتَيْنِ)**.

57- ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించారని సల్మాన్ ఫార్సీ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు: "**నిశ్చయంగా అల్లాహ్ బిడియం గలవాడు, దాతృత్వుడు. ఒక వ్యక్తి తన రెండు చేతులు ఎత్తి (ఏదైనా అడిగినప్పుడు) ఆ రెండు చేతులను ఏమీ ప్రసాదించకుండా త్రిప్పడాన్ని అల్లాహ్ ఇష్టపడడు**". (తిర్మిజి 3556. సహీహుల్ జామి).

*ఈ హదీసులో:*

అల్లాహ్ "హయా" (సిగ్గు), "కర్మ్" (దయ) గుణాలు గలవాడు. కాని ఆయనకు తగినరీతిలో. మానవుల గుణాల మాదిరిగా కాదు. ఎందుకనగా అల్లాహ్ గుణాలు మానవ గుణాల్లాంటివి ఎంత మాత్రం కావు. దుఆ

పద్ధతుల్లో ఒకటి దుఆ సందర్భంలో చేతులు ఎత్తడం. దుఆ చేస్తూ ఉండడం ఎంత శుభప్రదమో తెలుస్తుంది. ఎప్పుడూ అల్లాహ్ దయ పట్ల నిరాశ చెందవద్దు. ఆయన దయ, మేలు చాలా విశాలమైనది అంతటిని ఆవరించి ఉంది.

عَنْ أَنَسِ بْنِ مَالِكٍ ﷺ قَالَ: غَلَا السِّعْرُ عَلَى عَهْدِ رَسُولِ الله ﷺ فَقَالُوا: يَا رَسُولَ الله لَوْ سَعَّرْتَ فَقَالَ: **(إِنَّ اللهَ هُوَ الْخَالِقُ الْقَابِضُ الْبَاسِطُ الرَّازِقُ الْمُسَعِّرُ وَإِنِّي لَأَرْجُو أَنْ أَلْقَى اللهَ وَلَا يَطْلُبُنِي أَحَدٌ بِمَظْلَمَةٍ ظَلَمْتُهَا إِيَّاهُ فِي دَمٍ وَلَا مَالٍ)**

58- అనస్ బిన్ మాలిక్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో వస్తువుల ధరలు బాగా పెరిగిపోయాయి. ఈ విషయం గురించి ప్రజలు, 'దైవప్రవక్తా! (ధరలు చాలా పెరిగిపోయాయి) తమరు మా కొరకు ధరలు నిర్ధారించండి' అని విన్నవించుకున్నారు. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రబోధించారుః **"నిశ్చయంగా అల్లాహ్ యే సృష్టికర్త, పరిమితంగా ఇచ్చేవాడు, పుష్కలంగా ఇచ్చేవాడు, జీవనోపాధి ప్రసాదించేవాడు మరియు ధరలు నిర్ధారించేవాడు. మీలో ఏ ఒక్కరూ రక్తం మరియు ఆస్తి విషయంలో తనకు అన్యాయం జరిగిందంటూ నాపై నిందమోపని స్థితిలో నేను సర్వోన్నతుడైన అల్లాహ్ ను కలుసుకోగోరుతున్నాను".** (అబూ దావూద్ 3451, తిర్మిజి 1314, ఇబ్నుమాజ 2200).

### *ఈ హదీసులోః*

ఈ హదీసులో వచ్చిన అల్లాహ్ యొక్క గుణాలను, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపినట్లు నమ్మాలి. ఎందుకనగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సృష్టిలోకెల్లా అందరికంటే ఎక్కువగా అల్లాహ్ గురించి

తెలిసినవారు. ప్రజలకు వారి ఆస్తిలో అన్యాయం చేయుట, వారికి నష్టపరచుట నుండి హెచ్చరించ- బడింది. వ్యాపారస్తుల లాభాలు, ధరల నిర్థారణలు సాంప్రదాయ ప్రకారంగా ఉండి, వారు ఏలాంటి స్పష్టమైన మోసాలు చేయనప్పుడు వారిని ఇబ్బందులకు గురి చేయడం నుండి దూరముండాలని తాకీదు చేయబడింది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ పట్ల ఎంత భయభీతగలవారో, ప్రజల కొరకు ఏ విధంగా న్యాయం కోరేవారో తెలిసింది.

عَنْ هَانِئٍ بنِ يَزِيد أَنَّهُ لَمَّا وَفَدَ إِلَى رَسُولِ الله ﷺ مَعَ قَوْمِهِ سَمِعَهُمْ يَكْنُونَهُ بِأَبِي الْحَكَمِ فَدَعَاهُ رَسُولُ الله ﷺ فَقَالَ: **(إِنَّ الله هُوَ الْحَكَمُ وَإِلَيْهِ الْحُكْمُ فَلِمَ تُكْنَى أَبَا الْحَكَمِ)** فَقَالَ إِنَّ قَوْمِي إِذَا اخْتَلَفُوا فِي شَيْءٍ أَتَوْنِي فَحَكَمْتُ بَيْنَهُمْ فَرَضِيَ كِلَا الْفَرِيقَيْنِ فَقَالَ رَسُولُ الله ﷺ: **(مَا أَحْسَنَ هَذَا فَمَا لَكَ مِنْ الْوَلَدِ)** قَالَ: لِي شُرَيْحٌ وَمُسْلِمٌ وَعَبْدُ الله قَالَ: **(فَمَنْ أَكْبَرُهُمْ)** قُلْتُ: شُرَيْحٌ قَالَ: **(فَأَنْتَ أَبُو شُرَيْحٍ)**.

59- హానీ బిన్ యజీద్ రజియల్లాహు అన్హు ఉల్లేఖనం ప్రకారం: ఆయన ఒకసారి తమ తెగవారితో ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చారు. అప్పుడు ఆయన తమ విశేషనామము (Surname) 'అబుల్ హకం'తో పిలువబడేవారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అతనికి ఇలా ఉపదేశించారుః **"నిశ్చయంగా హకం అల్లాహ్ మాత్రమే. హుకుం (ఆజ్ఞ, ఆదేశం, తీర్పు) కూడా ఆయనది మాత్రమే చెల్లుతుంది. సరే! నీ విశేషనామం 'అబుల్ హకం' అని ఎలా పడింది?"** అని అడిగారు. అందుకు ఆయన ఇలా చెప్పారుః 'నా తెగవారు విభేదాల్లో పడినప్పుడు నా వద్దకు వచ్చేవారు. నేను వారి మధ్య తీర్పు చేసేవాడ్ని. ఇరువర్గాలు నాతీర్పుతో తృప్తి పడేవి'. **"ఇది చాలా మంచి విషయమే. నీకేమైనా**

**సంతానం ఉందా?"** అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం అడిగారు. 'షురైహ్, ముస్లిం, అబ్దుల్లాహ్' అని ఆయన చెప్పారు. **"వారిలో పెద్ద ఎవరు?"** అని ప్రవక్త అడిగారు. 'షురైహ్' అని ఆయన చెప్పారు. **"అయితే నీవు ఈ నాటి నుండి అబూ షురైహ్"** అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పారు. (అబూ దావూద్ 4955, నిసాయి 5292).

*ఈ హదీసులోః*

హుకుం, అల్లాహ్ గుణం. అందరి హాకంలోకెల్లా గొప్ప హాకం అల్లాహ్ మాత్రమే. అల్లాహ్ ఆదేశం చదవండిః ﴾**అల్లాహ్ పై నమ్మకం గలవారి దృష్టిలో అల్లాహ్ కంటే మంచి తీర్పు చెయ్యగలవాడెవడు?**﴿. (5: 50). అల్లాహ్ తన మాటల్లో, పనుల్లో, తీర్పుల్లో, కర్మ నిర్ణయాల్లో న్యాయంగా తీర్పు చేయువాడు. సర్వ వ్యవహారాలు చేరుకునేది ఆయన వద్దకే. చివరి తీర్పు (అంతిమ జడ్జిమెంట్) ఆయన వద్దే జరుగుతుంది. ప్రళయదినాన ప్రజల మధ్య తీర్పు ఇచ్చువాడు ఆయన మాత్రమే. అప్పుడు ఆయన బాధితునికి బాధించినవాని నుండి న్యాయం ఇప్పించి ఉంటాడు. రవ్వంత అన్యాయం లేకుండా, ఎవరి ఇసుమంత పుణ్యం వృధాపోకుండా ప్రజల లెక్క తీసుకుంటాడు. ఆయన వచనాలు సత్యమైనవి. ఆదేశాలు న్యాయంతో కూడినవి. ﴾**సత్యం రీత్యా, న్యాయం రీత్యా నీ ప్రభువు వాక్కు పరిపూర్ణమైనది**﴿. (6: 115). ఒక దుఆలో ఈ పదాలు వచ్చాయిః **(వబిక ఖాసమ్తు వఇలైక హాకమ్తు)** అంటే; నా సర్వ వ్యవహారాలు నీ ముందే ఉంచుతున్నాను. న్యాయ తీర్పు కొరకై నీవైపే వస్తున్నాను. న్యాయంగా తీర్పు చేసేవాడు అల్లాహ్, చాలా పరిశుద్ధుడు. ఆయన తీర్పు, నిర్ణయాలను పునఃపరిశీలించగలిగే వాడెవడూ లేడు. ఆయన వినేవాడు, అన్నీ తెలిసినవాడు.

నోట్: హుకుం అనగా ఆదేశము లేదా తీర్పు. హాకం అనగా ఆదేశించువాడు లేదా తీర్పునిచ్చువాడు.

عَنِ النَّوَّاسِ بْنِ سَمْعَانَ الْكِلَابِيِّ ﵁ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ ﷺ يَقُولُ: **(الْمِيزَانُ بِيَدِ الرَّحْمَنِ يَرْفَعُ أَقْوَامًا وَيَخْفِضُ آخَرِينَ إِلَى يَوْمِ الْقِيَامَةِ)**

60- ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారని నవాస్ బిన్ సమ్ఆన్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః "**ప్రళయదినాన త్రాసు రహ్మాన్ చేతిలో ఉంటుంది. ఆయన దాని ద్వారా కొందరికి ఉన్నత స్థానం ప్రసాదిస్తే మరి కొందరిని పతనానికి గురి చేస్తాడు**". (ఇబ్ను మాజ 199. సహీహుల్ జామి 5747).

*ఈ హదీసులోః*

అల్లాహ్ యొక్క చేయి మరియు త్రాసు విషయం ఖుర్ఆన్, హదీసులో వచ్చిన రీతిలో నమ్మాలి. అల్లాహ్ చేతిని మానవుల చేతులతో పోల్చవద్దు. అబద్ధాలు పలికే, నిందలు మోపేవారి చేష్టలకు అల్లాహ్ అతీతుడు, ఉన్నతుడు. ఉన్నత స్థానం ప్రసాదించడం, పతనానికి గురి చేయడం అల్లాహ్ తరఫున జరుగుతుంది. అల్లాహ్ ఎవరికి ఉన్నతం ప్రసాదించాలనుకుంటాడో అతడ్ని ప్రజలు ఛీ అని దూరము చేసినా, అల్లాహ్ వాస్తవ రూపంలో అతనికి ఉన్నతం ప్రసాదిస్తాడు. ఎవరిని పతనానికి గురి చేయాలనుకుంటాడో, ప్రజలందరూ కలసి అతన్ని పైకి లేపినా, అల్లాహ్ అతడ్ని పతనానికి గురి చేసే తీరుతాడు.

عَنْ أَبِي هُرَيْرَةَ ﵁ عَنِ النَّبِيِّ ﷺ قَالَ: **(إِنَّ يَمِينَ اللهِ مَلْأَى لَا يَغِيضُهَا نَفَقَةٌ سَحَّاءُ اللَّيْلَ وَالنَّهَارَ أَرَأَيْتُمْ مَا أَنْفَقَ مُنْذُ خَلَقَ السَّمَوَاتِ وَالْأَرْضَ فَإِنَّهُ لَمْ يَنْقُصْ مَا فِي يَمِينِهِ وَعَرْشُهُ عَلَى الْمَاءِ وَبِيَدِهِ الْأُخْرَى الْقَبْضُ يَرْفَعُ وَيَخْفِضُ)**

61- ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించారని అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః "**అల్లాహ్ చేయి (సకల విధాల**

**సిరిసంపదలతో) నిండుగా ఉంది. దాన్ని రేయింబవళ్ళు నిర్విరామంగా ఖర్చు చేసినా తరగదు. అల్లాహ్ భూమ్యాకాశాలను సృష్టించినప్పటి నుండి ఎంత ఖర్చు చేశాడో మీరెప్పుడైనా ఆలోచించారా? ఇంత ఖర్చు చేసినా ఆయన చేతిలో ఉన్న నిధి నిక్షేపాలలో రవ్వంత కూడా తగ్గలేదు. ఆయన సింహాసనం నీళ్ళ మీద ఉంది. ఆయన మరో చేతిలో త్రాసు ఉంది. ఆయన తలచుకుంటే ఎవరినైనా ఉచ్ఛ స్థాయికి తీసుకు రాగలడు అలాగే ఎవరినైనా అధోగతి పాలు చేయగలడు".** (బుఖారి 7419, ముస్లిం 993).

*ఈ హదీసులో:*

అల్లాహ్ కు రెండు చేతులన్నాయని, అవి ఆయనకు తగిన రీతిలో ఉన్నాయని నమ్మాలి. ఏ మాత్రం 'తహ్ రీఫ్', 'తత్ తీల్', 'తక్ యీఫ్', 'తమ్ సీల్'(4) లేకుండా నమ్మాలి. అవి రెండూ కుడి చేతులే. వాటిలో అంతంకాని మేళ్ళున్నాయి. ఈ హదీసులో పరమపవిత్రుని అపార దాన గుణం, మహాదయాదాక్షిణ్యాల ప్రస్తావన ఉంది. ఆయన నిధి నిక్షేపాలు ఎల్లప్పుడూ నిండే ఉన్నాయి. ఎప్పుడూ అంతం కావు. ఆయన సింహాసనం నీళ్ళపై ఉందని నమ్మాలి. కర్మ, అదృష్టం, సత్కార్యాలు, దుష్కార్యాల త్రాసు ఆయన వద్ద ఉంది. ఆయన తాను కోరిన జాతులను, దాసులను ఉచ్ఛ- స్థాయికి తీసుకువెళ్తాడు. కోరినవారిని అధోగతి పాలుజేస్తాడు. ఉన్నతానికి చేర్చుట, అధోగతి పాలు చేయుట మరియు

(4) **'తహ్ రీఫ్'** అంటేః ఏ ఆధారము లేకుండా నామగుణాల భావాన్ని మార్చుట. తారుమారు చేయుట. **'తత్ తీల్'** అంటేః అల్లాహ్ గుణనామాలన్నిటిని లేదా కొన్నిటిని తిరస్కరించుట. అల్లాహ్ ను నిరాకారునిగా నమ్ముట. **'తక్ యీఫ్'** అంటేః అల్లాహ్ గుణాలను మాట, ఊహ ద్వారా ఏదైనా ఒక రూపం ఇచ్చే ప్రయత్నం చేయుట. అల్లాహ్ చేయి అలా ఉంటుంది, ఇలా ఉంటుంది అని అనుట. **'తమ్ సీల్'** అంటేః అల్లాహ్ గుణాలను సృష్టి గుణాలతో పోల్చుట. లేదా సృష్టి గుణాల మాదిరిగా ఉంటాయని విశ్వసించుట.

పట్టు- కొనుట ఇవన్నీ అల్లాహ్ పనుల్లో లెక్కించ బడుతాయి. అల్లాహ్ ఆదేశం: ﴾**తగ్గించటం, అధికం చేయటమంతా అల్లాహ్ చేతిలోనే ఉంది, ఆయన వైపునకే మీరంతా తిరిగి పోవలసి ఉంది**﴿. (2: 245).

**عَنْ أَنَسٍ ﷺ عَنْ النَّبِيِّ ﷺ قَالَ: (لَا يَزَالُ يُلْقَى فِيهَا ﴿وَتَقُولُ هَلْ مِنْ مَزِيدٍ﴾. [ق:٣٠] حَتَّى يَضَعَ فِيهَا رَبُّ الْعَالَمِينَ قَدَمَهُ فَيَنْزَوِي بَعْضُهَا إِلَى بَعْضٍ ثُمَّ تَقُولُ قَدْ قَدْ بِعِزَّتِكَ وَكَرَمِكَ وَلَا تَزَالُ الْجَنَّةُ تَفْضُلُ حَتَّى يُنْشِئَ اللهُ لَهَا خَلْقًا فَيُسْكِنَهُمْ فَضْلَ الْجَنَّةِ)**

62- "**నరకవాసులు నరకంలో వేయబడుతూ ఉంటారు, నరకం ﴾ఇంకేమయినా ఉంటే తెచ్చి పడేయండి﴿ అని అంటుంది. చివరికి సర్వలోకాల ప్రభువు తన కాలును దాని మీద పెడతాడు. నరకం తనంతటతాన సంకోచించిపోతుంది. ఇంకా ఇలా అంటుందిః "నీ గౌరవప్రతిష్ఠల సాక్ష్యం! చాలు, చాలు". స్వర్గంలో స్థలం ఎల్లప్పుడూ ఖాళీగానే ఉంటుంది. అల్లాహ్ దాని కొరకు కొత్తగా కొందరిని సృష్టిస్తాడు. ఆ ఖాళీ స్థలంలో వారిని నివసింపజేస్తాడు**" అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని అనస్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు. (బుఖారి 7384, ముస్లిం 1185).

*ఈ హదీసులోః*

అల్లాహ్ కు కాలు ఉన్నదని తెలిసింది. అది అతనికి తగినట్లుగా ఉంటుంది, మానవుల కాళ్ళతో పోల్చరాదు. ﴾**ఆయనను పోలినది ఏదీ లేదు. ఆయన వినేవాడు. అన్నీ చూసేవాడు**﴿. (42: 11). ఈ హదీసులో ఆ పరమపవిత్రుని ఔన్నత్యం, ప్రాబల్యం తెలుపబడింది. ఆయన పట్టు చాలా పటిష్టంగా ఉంటుంది. అల్లాహ్ అనుమతితో నరకం మాట్లాడుతుంది. అల్లాహ్ యొక్క కారుణ్యం ఆయన కోపంపై

గెలుపొందింది. అందుకే నరకంలో ఎక్కువ అయినవారిని కూడా తీశాడు. స్వర్గంలో ఖాళీ స్థలం ఉన్నందుకు మరి కొందర్ని సృష్టించాడు. ఇందులో నరకం ఎంత భయంకర స్థలమో తెలిసింది. అల్లాహ్ మనల్ని దాని నుండి కాపాడుగాక! ఆమీన్! అల్లాహ్ గుణనామముల గురించి మరియు అగోచర విషయాల గురించి వచ్చిన హదీసులను ప్రవక్త సహచరులు విని విశ్వసించారు. వాటిని తు.చ. తప్పకుండా నమ్మారు. వాటిని సత్యం అని తృప్తి చెందారు. వాటి ప్రకారం ఆచరించారు. వాటిని తిరస్కరించలేదు. వాటి పోలిక ఇతరులతో ఉంది అని చెప్పలేదు.

عَنْ عَدِيِّ بْنِ حَاتِمٍ قَالَ: قَالَ رَسُولُ الله ﷺ: **(مَا مِنْكُمْ أَحَدٌ إِلَّا سَيُكَلِّمُهُ رَبُّهُ لَيْسَ بَيْنَهُ وَبَيْنَهُ تُرْجُمَانٌ فَيَنْظُرُ أَيْمَنَ مِنْهُ فَلَا يَرَى إِلَّا مَا قَدَّمَ مِنْ عَمَلِهِ وَيَنْظُرُ أَشْأَمَ مِنْهُ فَلَا يَرَى إِلَّا مَا قَدَّمَ وَيَنْظُرُ بَيْنَ يَدَيْهِ فَلَا يَرَى إِلَّا النَّارَ تِلْقَاءَ وَجْهِهِ فَاتَّقُوا النَّارَ وَلَوْ بِشِقِّ تَمْرَةٍ).**

63- ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ప్రవచించారని అదీ బిన్ హాతిం రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః "**అతి త్వరలోనే అల్లాహ్ ప్రళయదినాన మీలోని ప్రతి వ్యక్తితో ప్రత్యక్షంగా మాట్లాడతాడు. ఆ రోజు అల్లాహ్‌కు, దాసునికి మధ్య ఎలాంటి అనువాదకుడు ఉండడు. దాసుడు తన కుడి వైపు చూస్తాడు. అక్కడ తను ఆచరించిన కర్మల తప్ప మరేమీ కనబడదు. ఎడమ వైపు చూస్తాడు. అక్కడా తాను ముందుకు పంపుకున్న కర్మలు తప్ప మరేది చూడడు. తన ముందు చూస్తాడు. అచ్చట అతన్ని ఆహ్వానిస్తున్నటువంటి అగ్ని కన్పిస్తుంది. అందువల్ల మీలో ఎవరైనా ఓ ఖర్జూరపు ముక్కయినా సరే దానం చేసి తననుతాను నరకం నుండి కాపాడుకో గలిగితే కాపాడుకోవాలి**". (బుఖారి 7512, ముస్లిం 1016).

*ఈ హదీసులో:*

అల్లాహ్ మాట్లాడుతాడు. అది ఆయన గౌరవానికి తగినట్లు. ప్రళయదినాన తన దాసునితో అనువాదకుని సహాయం లేకుండా మాట్లాడుతాడు. తీర్పు దినాన నరకం మానవుని ముందుకు తీసుకురాబడుతుంది. ఆ నాటి కఠినమైన శిక్ష నుండి తప్పించు- కునే ఒక గొప్ప మార్గం అపారంగా దానధర్మాలు చేయడం. మనిషి ఏ చిన్న సత్కార్యాన్ని కూడా విలువలేనిదని భావించవద్దు. సత్కార్యాలు మనిషి మోక్షానికి గొప్ప సబబు అవుతాయి.

عَن عَائِشَةَ ﵁ قَالَتْ: يَا رَسُولَ الله إِنْ وَافَقْتُ لَيْلَةَ الْقَدْرِ فَبِمَ أَدْعُو قَالَ: قُولِي: **(اللَّهُمَّ إِنَّكَ عَفُوٌّ تُحِبُّ الْعَفْوَ فَاعْفُ عَنِّي)**.

64- ఆయిష రజియల్లాహు అన్హ ఉల్లేఖనం ప్రకారం: ఒకసారి నేను 'ప్రవక్తా! నేను లైలతుల్ **ఖద్ర్**ను పొందిన యడల ఏ దుఆ చదవాలి?' అని అడిగాను. అందుకు ఆయన "**అల్లాహుమ్మ ఇన్నక అఫువ్వున్ తుహిబ్బుల్ అఫ్వ, ఫఅ్ ఫు అన్నీ**" చదవమని చెప్పారు. అంటే ఓ అల్లాహ్ నీవు అమితంగా మన్నించువానివి. మన్నింపు గుణాన్ని ప్రేమించువానివి. నన్ను మన్నించుము.

*ఈ హదీసులో:*

మన్నించుట, ప్రేమించుట ఇవి రెండు అల్లాహ్ గుణాలని, అవి ఆయనకు తగిన రీతిలో ఉన్నాయని నమ్మాలి. ప్రజలతో మన్నింపు వైఖరి అవలంభించువారిని అల్లాహ్ ప్రేమిస్తాడు. అల్లాహ్ ఇష్టపడే సద్గుణాలను మనిషి అవలంబించే ప్రయత్నం చేయాలి. మనిషి ఆచరణకు తగినట్లు ఫలితం ఉండును. ప్రజల్ని మన్నించినవాడిని అల్లాహ్ మన్నిస్తాడు. అల్లాహ్ మన్నింపు పొందుటకు మనిషి చాలా కాంక్షించాలి. అల్లాహ్ తన తప్పిదాలను క్షమించి, పాపాల ప్రక్షాళనం చేయాలని ఆయన్ని వేడుకోవాలి.

**عَن جَابِرٍ ﷺ قَالَ: قَالَ النَّبِيُّ ﷺ: (يَتَجَلَّى لَنَا رَبُّنَا ضَاحِكًا يومَ الْقِيَامَةِ).**

65- "**ప్రళయదినాన మా ప్రభువు నవ్వుకుంటూ మన ముందు ప్రత్యక్షమవుతాడు**" అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని జాబిర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు. (సహీహుల్ జామి 8018).

*ఈ హదీసులో:*

ఈ హదీసులో తెలుపబడిన అల్లాహ్ యొక్క రెండు గుణాలను ఆయనకు తగినరీతిలో నమ్మాలి. ఒకటి: ప్రత్యక్షమగుట. రెండవది: నవ్వుట. పుణ్యాత్ములకు ఇది అల్లాహ్ యొక్క గొప్ప వరం. అల్లాహ్ వారి ముందు ప్రళయదినాన ప్రత్యక్షమవుతాడు. వారు అల్లాహ్ ను చూస్తారు. వారిని చూసి అల్లాహ్ నవ్వుతాడు. అవిశ్వాసులు అల్లాహ్ ను చూడలేరు. (అల్లాహ్ మనందరికీ తన దర్శన భాగ్యం ప్రసాదించుగాక! ఆమీన్!!).

**عَنْ أَبِي هُرَيْرَةَ ﷺ أَنَّ رَسُولَ اللهِ ﷺ قَالَ: (يَضْحَكُ اللهُ إِلَى رَجُلَيْنِ يَقْتُلُ أَحَدُهُمَا الْآخَرَ كِلَاهُمَا يَدْخُلُ الْجَنَّةَ).**

66- "**అల్లాహ్ ఇద్దరు మనుషులను చూసి (సంతోషంతో) నవ్వుతాడు. వారిలో ఒకడు మరొకడ్ని వధిస్తాడు. అయినప్పటికీ ఇద్దరూ స్వర్గానికి వెళ్తారు**" అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లఖించారు. (బుఖారి 2826, ముస్లిం 1890).

*ఈ హదీసులో:*

నవ్వుట అల్లాహ్ గుణం అని, అది అల్లాహ్ కు తగినరీతిలో ఉంటుందని నమ్మాలి. ప్రవక్త సహచరులు విశ్వసించారు. ఎలా? ఎందుకు? అని వాదించలేదు. దానికి తప్పుడు భావాలు వెతకలేదు. అల్లాహ్ నవ్వు మానవుల నవ్వు లాంటిది కాదు. ﴾**ఆయనను పోలినది ఏదీ లేదు. ఆయన వినువాడు, అన్నీ చూచువాడు**﴿. (42: 11).

ఈ హదీసులో అల్లాహ్ యొక్క విశాలమైన కరుణ, తౌబా చేయువానిని మన్నిస్తాడన్న శుభవార్త ఉంది. హంతకుడు సయితం తౌబా చేసి, సత్కార్యాలు చేసినచో అల్లాహ్ అతని తౌబాను స్వీకరిస్తాడు. అతన్ని క్షమించి స్వర్గంలో ప్రవేశింపజేస్తాడు.

عَن أَبِي هُرَيْرَةَ ﷺ يَقُولُ: سَمِعْتُ رَسُولَ الله ﷺ يَقُولُ: **(عَجِبَ رَبُّنَا عَزَّ وَجَلَّ مِنْ قَوْمٍ يُقَادُونَ إِلَى الجَنَّةِ فِي السَّلَاسِلِ)**.

67- "**సంకెళ్ళలో బంధింపబడి స్వర్గంలో పంపబడేవారిని చూసి మన ప్రభువు ఆశ్చర్యపోయాడు**" అని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పగా తాను విన్నట్లు అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారు. (అబూ దావూద్ 2677, బుఖారి 3010).

*ఈ హదీసులో:*

ఆశ్చర్యం పడుట కూడా అల్లాహ్ గుణం అని అది ఆయనకు తగినరీతిలో ఉంటుందని నమ్మాలి. మానవుల్లో ఉండే ఆశ్చర్య గుణం రీతిలో ఉంటుందని భావించనూ వద్దు. ﴾**ఆయనను పోలినది ఏదీ లేదు. ఆయన వినువాడు, అన్నీ చూచువాడు**﴿. (42: 11). మనిషి తన అల్ప దృష్టి, ఆలోచన వలన ఇతరుల సలహా, అభిప్రాయం లేనిది స్వయంగా మంచిని ఎన్నుకోలేడు. సత్యం స్వీకరించమని, దుష్కార్యం త్యజించమని ఒక వ్యక్తికి మాటిమాటికి చెప్పడం వల్ల అతనికి ప్రయోజనం కలుగవచ్చు. అతని వల్ల బోధకునికి ఏదైనా బాధ కలిగినా సరే. ఎంతైనా మనస్సు చెడుకై ప్రేరేపిస్తూ ఉంటుంది. ఇందులో సద్గుణసంపన్నుడైన మిత్రుడు, సద్బోధచేసే స్నేహితుడు మరియు పుణ్యకార్యాల్లో సహాయపడే- వారి ఘనత ఉంది. అల్లాహ్ ఆదేశం: ﴾**మంచి మరియు దైవభక్తి విషయాల్లో అందరితోనూ సహకరించండి. పాప కార్యాల్లో అత్యాచారాలలో ఎవరితోనూ సహకరించకండి**﴿. (5: 2).

కొందరు సత్కార్యాలు చేయుటకు బలవంతము చేయబడుతారు. అలా వారి మనస్సు మెత్తబడి ఆ పని చేస్తారు. స్వర్గం మనస్సుకు రుచించని విషయాలతో కప్పబడి ఉంది. సత్కార్యం మొదటిసారి చేసినప్పుడు మనస్సుకు భారం ఏర్పడుతుంది. ప్రజలు సత్యం స్వీకరించి, నరకం నుండి రక్షణ పొందుటకు, వారిపై కొంచెం బలవంతం చేయవచ్చును. వారు తమ ఇష్టంతో చెడును ఎన్నుకుంటే, వారి ఇష్టం వారిది అని మౌనం వహించరాదు. ఆ చెడు నుండి వారిని ఆపాలి. ఈ హదీసులో ప్రవక్త అనుచర సంఘం ఘనత తెలుపబడింది. వారు స్వర్గంలో చేరడానికి పరస్పరం సహాయపడతారు.

عَنْ عَبْدِ الله بْنِ الشِّخِّيرِ قَالَ: جَاءَ رَجُلٌ إِلَى النَّبِيِّ ﷺ فَقَالَ أَنْتَ سَيِّدُ قُرَيْشٍ فَقَالَ النَّبِيُّ ﷺ: **(السَّيِّدُ الله)** قَالَ أَنْتَ أَفْضَلُهَا فِيهَا قَوْلًا وَأَعْظَمُهَا فِيهَا طَوْلًا فَقَالَ رَسُولُ الله ﷺ: **(لِيَقُلْ أَحَدُكُمْ بِقَوْلِهِ وَلَا يَسْتَجِرُّهُ الشَّيْطَانُ)**

68- అబ్దుల్లాహ్ బిన్ షిఖ్ఖీర్ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః ఒక వ్యక్తి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు వచ్చి, 'మీరు ఖురైషుల సయ్యిద్' అని అన్నాడు. దానికి ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం **"సయ్యిద్ అల్లాహ్ మాత్రమే"** అని చెప్పారు. అయితే 'మాట రీత్యా మీరు ఖురైషులో అందరికన్నా ఎక్కువ ఘనతగలవారు. వారిలో ఎక్కువ గౌరవ, మర్యాదలు గలవారు' అని ఆ వ్యక్తి చెప్పాడు. అప్పుడు ప్రవక్త చెప్పారుః **"మీలో ఎవరైనా ఈ వ్యక్తి చెప్పినటువంటి మాట చెప్పవచ్చు. కాని అతడ్ని షైతాన్ తన వలలో చిక్కించకుండా జాగ్రత్త పడాలి"**. (అహ్మద్. సహీహుల్ జామి 3700).

*ఈ హదీసులో:*

'సయ్యిద్' అను పదం సామాన్యంగా అల్లాహ్ కొరకే ఉపయోగ పడుతుంది. నాయకత్వం, గౌరవంలో అగ్ర స్థానం గలవాడు. దాతృత్వములో హద్దులు అధిగమించినవాడు, ఎవరి అమితమైన దయ అందరికి ఆవరించి ఉందో, ఎవని భయం అందరికి ఉందో అతడు 'సయ్యిద్'. ఇలాంటి గుణాలన్నియూ అల్లాహ్ తప్ప ఎవరికి లేవు. మానవుడు 'సయ్యిద్' అని అనబడతాడు. కాని అతనికి ఇలాంటి గుణాలు లేవు, ఉండవు.

قَالَ الشَّيْخُ مِنْ بَنِي غِفَارٍ سَمِعْتُ رَسُولَ الله ﷺ يَقُولُ: **(إِنَّ اللهَ عَزَّ وَجَلَّ يُنْشِئُ السَّحَابَ فَيَنْطِقُ أَحْسَنَ الْمَنْطِقِ وَيَضْحَكُ أَحْسَنَ الضَّحِكِ)**

69- ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం చెప్పగా తాను విన్నట్లు బనీ ఘిఫార్ లోని ఒక షేఖ్ ఉల్లేఖించారు: **"అల్లాహ్ మేఘాన్ని సృష్టించాడు. అది చక్కగా మాట్లాడుతుంది. అందంగా నవ్వుతుంది"**. (అహ్మద్. సహీహుల్ జామి)

*ఈ హదీసులో:*

ఈ హదీసులో తెలుపబడిన విషయాల్ని ఎలా తెలుపబడ్డాయో అలాగే నమ్మాలి. ఏలాంటి సందేహం, అనుమానాలకు గురి కాకూడదు. మేఘాన్ని సృష్టించడం, అది మాట్లాడడం, నవ్వడం అల్లాహ్ శక్తి మరియు ఆయన సంపూర్ణ వివేచనకు సూచనాలు. 'ఉరుము' మేఘాల మాట, 'మెరుపు' దాని నవ్వు అని కొందరన్నారు. మేఘాల ప్రస్తావన ఖుర్ఆనులో ఇలా ఉంది: ﴾**ఆయనే నీళ్ళతో బరువెక్కిన మేఘాలను సృష్టిస్తాడు. ఉరుము (మేఘాల గర్జన) ఆయనను స్తోత్రం చేస్తూ ఆయన పవిత్రతను కొనియాడుతోంది. దైవదూతలు ఆయన భయం వల్ల వణికిపోతూ ఆయనను కీర్తిస్తూ ఉంటారు. ఆయన ఫెళఫెళమనే పిడుగులను**

**పంపుతాడు. (తరచుగా) వాటిని తాను కోరినవారిపై పడవేస్తాడు. అయినా వీరు అల్లాహ్‌ను గురించి ఘర్షణపడుతున్నారు. వాస్తవంగా ఆయన యుక్తి అతిశక్తివంతమైనది﴾**. (13: 12,13).

عَنِ ابْنِ عُمَرَ ﷺ قَالَ: قَالَ رَسُولُ اللهِ ﷺ: **(أَنَّ لُقْمَانَ الْحَكِيمَ كَانَ يَقُولُ: إِنَّ اللهَ إِذَا اسْتُوْدِعَ شَيْئًا حَفِظَهُ)**

70- ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారని ఇబ్ను ఉమర్ రజియల్లాహు అన్హుమా ఉల్లేఖించారుః "**లుఖ్మాన్ హకీం ఇలా చెప్పేవారుః అల్లాహ్ కు ఏదైనా అప్పగించినచో అల్లాహ్ దాన్ని కాపాడుతాడు**". (అహ్మద్. సహీహుల్ జామి).

*ఈ హదీసులోః*

అల్లాహ్ గుణాల్లో ఒకటి కాపాడుట కూడా. మనిషి చేసే ప్రతి దానిని అల్లాహ్ భద్రపరుచుతాడు. అందుకు మానవుడు తన ధర్మం, అప్పగింత మరియు ఆచరణల ముగింపును అల్లాహ్‌కు అప్పగించాలి. ప్రయాణికుడ్ని సాగనంపేటప్పుడు చదవవలసిన దుఆ సహీ హదీసులో ఇలా ఉందిః "**అస్తౌదిఉల్లాహ దీనక వ అమానతక వ ఖవాతీమ ఆమాలిక**". (భావం: నేను నీ ధర్మం, అప్పగింత మరియు నీ ఆచరణల ముగింపును అల్లాహ్‌కు అప్పగిస్తున్నాను). అల్లాహ్‌కు సర్వమూ తెలుసు. ఏ చిన్న విషయం కూడా ఆయనకు దాగిలేదు. అల్లాహ్ ఆదేశం ఇలా ఉందిః ﴿**నీవు నీ మాటను బిగ్గరగా పలికినా పరవాలేదు. ఆయన మెల్లగా పలికిన మాటను మాత్రమే కాదు, దానికంటే అతి గోప్యమైన మాటను సైతమూ ఎరుగును﴾**. (20: 7).

عَنْ أَبِي سَعِيدٍ الْخُدْرِيِّ وَأَبِي هُرَيْرَةَ ﷺ قَالَا: قَالَ رَسُولُ اللهِ ﷺ: **(الْعِزُّ إِزَارُهُ وَالْكِبْرِيَاءُ رِدَاؤُهُ فَمَنْ يُنَازِعُنِي عَذَّبْتُهُ)**.

71- ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని అబూ సఈద్ ఖుద్రీ రజియల్లాహు అన్హు మరియు అబూ హురైర రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"గౌరవం అల్లాహ్ వస్త్రం, అహంకారం ఆయన దుప్పటి".** (అల్లాహ్ ఇలా చెప్పాడుః) **"ఈ రెండిట్లో ఏ ఒకదానిలోనైనా నాతో గొడవకు దిగినవాడిని నేను శిక్షిస్తాను".** (ముస్లిం 2620).

*ఈ హదీసులోః*

అన్ని రకాల గౌరవం, అధికారం మరియు గొప్పతనం, అహంకారం అల్లాహ్ కే తగునని రుజువవుతుంది. ఈ రెండు గుణాల్లో మానవుడు తన ప్రభువుతో పోరాటానికి (పోటికి) దిగవద్దు. అవి ఆయనకు ప్రత్యేకమైనవి. అల్లాహ్ ఎల్లవేళల్లో సర్వాధికారం, ప్రాబల్యం గలవాడయి, పరాజితుడు కానివాడయి ఉండుట ఆయన రుబూబియత్, ఉలూహియత్ యొక్క హక్కు. మానవుడు ఈ రెండిట్లో ఏ ఒక్క గుణం అయినా అతనిలో ఉందన్న భావనలో పడితే అల్లాహ్ తో ఆయన గుణగణాల్లో పోటిపడినట్లే, అల్లాహ్ గొప్పతనంలో భాగస్వామ్య వాదన చేసినట్లే. అందుచేత తన యజమాని ఎదుట వినయ వినమ్రత చూపి, తల వొగ్గి ఉండుట దాసునిపై తప్పనిసరి. ఈ దాస్యత్వ, వినయవినమ్రత గుణమే తన దాసుల్లో ఉండాలని అల్లాహ్ కోరాడు. దానిని విధిగా చేశాడు. అహంకారభావానికి గురి అయ్యేవారికి తప్పనిసరిగా శిక్షిస్తానని హెచ్చరించాడు.

قَالَ عَبْدُ اللهِ بْنُ قَيْسٍ ﷺ قَالَ رَسُولُ اللهِ ﷺ: **(مَا أَحَدٌ أَصْبَرَ عَلَى أَذًى يَسْمَعُهُ مِنَ اللهِ تَعَالَى إِنَّهُمْ يَجْعَلُونَ لَهُ نِدًّا وَيَجْعَلُونَ لَهُ وَلَدًا وَهُوَ مَعَ ذَلِكَ يَرْزُقُهُمْ وَيُعَافِيهِمْ وَيُعْطِيهِمْ)**

72- ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించారని అబూ మూసా అష్అరీ రజియల్లాహు అన్హు ఉల్లేఖించారుః **"కష్టం కలిగించే మాటలు**

**విని సహనం వహించడంలో అల్లాహ్ కు మించిన వాడెవడూ లేడు. మానవులు ఇతరులను ఆయనకు సాటి కల్పిస్తారు. ఆయనకు సంతానం ఉందని ఆరోపిస్తారు. అయినా అల్లాహ్ వారిని వెంటనే శిక్షించకుండా వారికి ఉపాధినిస్తాడు, అనుగ్రహాలు ప్రసాదిస్తాడు".** (ముస్లిం 2804, బుఖారి 6099).

*ఈ హదీసులో:*

అల్లాహ్ వహించే సహనం ఆయన గౌరవానికి తగినట్లుంది. మానవుల్లాంటి సహనం కాదు. అల్లాహ్ శక్తిసంపన్నుడు, కఠినంగా శిక్షించువాడయినప్పటికీ, తన దాసుల పట్ల నిగ్రహం చూపుతు- న్నాడు. ఎందుకనగా ఆయన కరుణ, ఆయన కోపంపై ఆధిక్యత పొందింది. పాపాల్లో అతిఘోరమైనది అల్లాహ్ కు సాటి కల్పించుట. ఆయనకు భార్యా, సంతానాలున్నాయని భావించుట. అల్లాహ్ అవిశ్వాసుడ్ని, అతను అవిశ్వాసుడైనప్పటికీ దయ చూపి, ఇహలోకంలో ఉపాధినిస్తున్నాడు. శిక్షించకుండా వ్యవధినిస్తున్నాడు. పరలోకంలో సంపూర్ణ శిక్ష ఇస్తాడు. ఈ హదీసులో అల్లాహ్ తన దాసుల మాటను వినువాడు అని రుజువవుతుంది. వినడంలో ఆయనకు పోలినవాడెవడు లేడు. **﴾ఆయనకు పోలినది ఏదీ లేదు. ఆయన వినువాడు, చూచువాడు﴿.**